

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో నలుగురు అరెస్ట్

- సిట్ దర్యాప్తులో అక్రమాలు బట్టబయలు

- ఏఆర్ డెయిరీ పేరుతో కథ నడిపిన వైష్ణవీ డెయిరీ

3



◆ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం

◆ రెండు సెషన్లుగా సమావేశం ◆ కీలక అంశాలపై చర్చ

◆ ఆయా శాఖల తరపున ప్రజెంటేషన్లు పంపాలని కార్యదర్శులకు సీఎస్ ఆదేశం

◆ కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి జరిగే మేలు, స్వర్ణాంధ్ర-2047పైనా చర్చ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పాలనను పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కేబినెట్ సమావేశాల్లో ఆ మేరకు మంత్రులకు దిశానిర్దేశం చేస్తున్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పాలనలో వేగం అందుకోవాలని అధికారులకు మార్గదర్శకాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 11న సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శులతో కీలక సమావేశం జరగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు సెషన్లుగా జరిగే ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులతో పాలనాపరమైన అంశాలపై చర్చిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాధించిన విజయాలు, ఈ ఏడాది మార్చి వరకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, మ్యానిఫెస్టోలోని హామీల అమలు, కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు, స్వర్ణాంధ్ర -2047పై అంశాలపై కూడా చర్చ ఉంటుంది. గత కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరు, హెచ్‌వోడీ నుంచి మండల కార్యాలయాల వరకు ఆన్‌లైన్‌లో దస్త్రాల పరిశీలనపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

తొలి సెషన్లో ఫైళ్ల క్లియరెన్స్, జీఎస్‌డీపీపై చర్చిస్తారు. వాట్సాప్ గవర్నెన్స్, మిషన్ కర్మయోగిపై కూడా చర్చించనున్నారు. త్వరలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్‌పై రెండో సెషన్లో చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల తరపున ప్రజెంటేషన్లు పంపాలని కార్యదర్శులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం లోగా రెండు ప్రజెంటేషన్లు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజెంటేషన్లు ఉండాలని స్పష్టం చేశారు. ఒక్కో ప్రజెంటేషన్ నిడివి 15 నిమిషాలు ఉండాలని ఆదేశాల్లో సీఎస్ పేర్కొన్నారు.

### బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళ..

అసెంబ్లీలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 24న బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. దీనిపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఇప్పటికే ఆర్థికశాఖ పూర్తి కసరత్తు చేసింది. సమావేశంలో పలు శాఖలపై కార్యదర్శులకు కూడా సీఎం చంద్రబాబు స్పష్టత ఇవ్వనున్నారు. బడ్జెట్ ప్రవేశపెడుతున్న వేళ ఈ సమావేశం కీలకం కానుంది. గత కేబినెట్ సమావేశంలో మంత్రులకు సీఎం చంద్రబాబు ర్యాంకులు ప్రకటించారు. టీం వర్క్‌తో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రులకు ఎప్పటికప్పుడు చెబుతున్నారు. ఇందుకోసం అసాధారణ పని తీరును చూపించాలని సూచిస్తున్నారు. వచ్చే మూడు నెలలు కీలక పథకాలను అమలు చేస్తామని, వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని కూడా ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన 11న జరిగే సమావేశంలో మంత్రులకు దిశా నిర్దేశం చేయనున్నారు.




సీఎం చంద్రబాబు నేతృత్వంలో

## అభివృద్ధి పరుగులు

- మ్యాచింగ్ నిధులు ఇవ్వకుండా కేంద్ర పథకాలు నిర్వీర్యం చేసిన జగన్
- ఐదేళ్ల విధ్వంసాన్ని అధిగమిస్తున్నాం
- రహదారుల మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన చర్యలు
- మంత్రులు ఆనం, నారాయణ, సవిత, జనార్దన్‌రెడ్డి స్పష్టీకరణ
- ఆత్మకూరులో అట్టహాసంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

2

## ఐదేళ్ల పాలనలో ఏటిగట్లను పట్టించుకోని జగన్

3

- నేడు చంద్రబాబు పాలనలో బలోపేతానికి చర్యలు

- మంత్రి నిమ్మల రామానాయుడు



## పల్నాడు జిల్లాలో ట్రాక్టర్ బోల్తా నలుగురు మహిళా కూలీలు మృతి



- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ

అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లా, ముప్పాళ్లలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే సమయంలో ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

ముప్పాళ్ల మండలం బొల్లవరం వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతిచెందారు. చాగంటివారిపాలెంకు చెందిన 25 మంది మహిళా కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం బొల్లవరం గ్రామానికి ఆదివారం ఉదయం వెళ్లారు. ఎప్పటిలాగానే రోజంతా పని చేసిన కూలీలు సాయంత్రం సమయానికి ఇంటికి బయలుదేరారు. బొల్లవరంలో ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం ప్రయాణించే సరికే మాదల మేజర్ కాలువ కట్టపై ప్రమాదవశాత్తూ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మధిర గంగమ్మ (55), మధిర సామ్రాజ్యం (50), చక్కెర మాధవి (30), తేనెపల్లి పద్మావతి (45) అనే నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, కుటుంబసభ్యుల మరణవార్త విని బాధిత కుటుంబసభ్యులు ఆస్పత్రికి వద్దకు చేరుకుని బోరున విలపించారు. గ్రామానికి చెందిన నలుగురు ఒకేసారి మృతిచెందడంతో చాగంటివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## జ్యోతి యర్రాజీ విజయం ఏపీకి గర్వకారణం

4

- మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో గోల్డ్ మెడల్
- మెడల్ అందజేసి అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు
- ఐఓఏ ప్రెసిడెంట్, సభ్యులతో కలిసి పోటీలు వీక్షించిన శాప్ ఛైర్మన్
- ఏపీలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీ రూపొందిచామని వివరించిన రవినాయుడు

## నెత్తురోడిన దండకారణ్యం!

చత్తీస్‌గఢ్‌లో భీకర ఎన్‌కౌంటర్

31 మంది మావోలు మృతి



4

- కాల్పుల్లో ఇద్దరు జవాన్లు వీరమరణం
- చత్తీస్‌గడ్ చరిత్రలో రెండో పెద్ద ఎన్‌కౌంటర్
- మావోయిస్టులకు చావుదెబ్బ
- భద్రతా దళాల భారీ విజయం: అమిత్ షా

చైతన్యరథం

# సీఎం చంద్రబాబు నేతృత్వంలో

# అభివృద్ధి పరుగులు

- మ్యాచింగ్ నిధులు ఇవ్వకుండా కేంద్ర పథకాలు నిర్వీర్యం చేసిన జగన్
- ఐదేళ్ల విధ్వంసాన్ని అధిగమిస్తున్నాం
- సంక్షేమ హాస్టళ్లలో సన్నబియ్యంతో అన్నం
- రహదారుల మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన చర్యలు
- మంత్రులు ఆనం, నారాయణ, సవిత, జనార్దన్‌రెడ్డి స్పష్టీకరణ
- ఆత్మకూరులో అట్టహాసంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



నెల్లూరు (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా తాను అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో మంత్రి ఆనం ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్, ఎస్ సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తొలుత ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రులతో కలిసి రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆత్మకూరులో జెడ్పీ నిధులు రూ. 1.70 కోట్లతో నిర్మించనున్న నూతన పంచాయతీరాజ్ అతిథి గృహ నిర్మాణానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు.

### ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారం: మంత్రి ఆనం

ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. 2014కు ముందు తన హయాంలో మొదలుపెట్టి పెండింగ్‌లో వున్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైందన్న మంత్రి, ఆత్మకూరు అభివృద్ధిలో మంత్రులు, ఎంపీ, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధిని ఒక్కశాతం కూడా వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు తీసుకెళ్లలేకపోయారన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇటీవల తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమశిలను పరిశీలించి సోమశిల హైలెవల్ కాలువ పనులను, ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో పర్యటించి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు చెప్పారు. ఆ మేరకు అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో బాలికలకు విద్య ఎంతో అవసరమని భావించి అనేక విద్యాసంస్థలను గతంలో తాను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు తాజాగా మహాత్మాజోతిరావు పూలే బీసీ బాలికలపాఠశాలను ఆత్మకూరుకు తీసుకొచ్చి, తాత్కాలికంగా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలోనే నూతన భవనాల నిర్మాణానికి 10ఎకరాల భూమిని సేకరించాలని జిల్లా కలెక్టర్‌కు ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, మంత్రి నారాయణ ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అడిగిన వెంటనే నిధులిచ్చి ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి సహకరించారని చెప్పారు. బాలికలకు విద్య నేర్పిస్తే ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని భావించి ఈ గురుకుల విద్యాసంస్థను ఏర్పాటుచేసేందుకు కృషి చేసినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌బి మంత్రి జనార్దన్‌రెడ్డి అడిగిన వెంటనే నిధులిచ్చి ఆర్‌అండ్‌బి అతిథిగృహాన్ని పూర్తిచేసేందుకు సహకరించారని చెప్పారు. అమృత్-2 కింద ఆత్మకూరు ప్రజల దాహార్తి తీర్చేందుకు మంత్రి నారాయణ చొరవ చూపుతున్నారని చెప్పారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆత్మకూరుకు ప్రత్యేకంగా కేంద్రం నుంచి ఇళ్లు మంజూరు చేయించారని చెప్పారు. అందరి సహకారంతోనే ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏఎస్‌పేట దర్గా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. రాబోయే కాలంలో మరింత వేగంగా అందరి భాగస్వామ్యంతో ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు.

### సంక్షేమ హాస్టళ్లలో సన్న బియ్యంతో భోజనం: మంత్రి సవిత

రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని, మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేశారని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయాలనే సంకల్పంతో బీసీ కార్పొరేషన్ ద్వారా ఇతోధికంగా రుణాలు మంజూరు చేస్తూ పలు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలిస్తున్నట్లు చెప్పారు. లక్షమంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం బీసీ హాస్టళ్లను నిర్వీర్యం చేసిందని, కనీసం డైట్ బిల్లులు కూడా ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం బీసీ హాస్టళ్ల భవన మరమ్మతులకు రూ.100కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 105 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు వుంటే అందులో 105 పాఠశాలలను టీడీపీ ప్రభుత్వమే ప్రారంభించినట్లు చెప్పారు. పెనుకొండ, ఆత్మకూరులో కూడా ఈ ఏడాది నుంచి గురుకుల పాఠశాలలను ప్రారంభించినట్లు చెప్పారు. అన్ని సంక్షేమ హాస్టళ్లకు వచ్చే సంవత్సరం నుంచి సన్న బియ్యాన్ని అందించి విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించనున్నట్లు ఆమె చెప్పారు. అన్ని హాస్టళ్లలో మౌలిక వసతులతో పాటు ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌డీఏ ప్రభుత్వం బీసీల పక్షపాత ప్రభుత్వంగా ఆమె పేర్కొన్నారు.

### మెరుగ్గా రహదారులు: మంత్రి జనార్దన్‌రెడ్డి

ఆర్‌అండ్‌బి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల పాపాలతో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అన్ని రోడ్ల మరమ్మతులకు, అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. 27వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతులకు రూ.1120 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఇప్పటి వరకు 79శాతం పనులు పూర్తి కాగా 18వేల కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మతులు పూర్తి అయినట్లు చెప్పారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.2500 కోట్ల బకాయిలను కూడా తమ ప్రభుత్వం చెల్లించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర రవాణాశాఖ మంత్రి గడ్కరీ రూ. 90వేల కోట్ల వరకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రహదారులు బాగుంటేనే పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని, ఆ దిశగా రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నెల్లూరు జిల్లాలో 4వేల కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 80శాతం మేరకు పనులు పూర్తి అయినట్లు చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో 1300 కి.మీ. రహదారులను పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏజెన్సీకి అప్పగించి రహదారుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

### నిధులు మురగబెట్టిన వైసీపీ ప్రభుత్వం: మంత్రి నారాయణ

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ టీడ్కో ఇళ్ల సముదాయాల్లో రామాలయాలను నిర్మించాలని మంత్రి ఆనం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను సద్వినియోగం చేస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను తీసుకొచ్చామని, స్వచ్ఛ భారత్, అమృత్ పథకాల నిధులతోద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2019లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా రూ.5350 కోట్లు మంజూరు చేయించామన్నారు. కేంద్రం 70శాతం నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చినా తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకుండా.. నిధులు రాకుండా చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఆ నిధులను తిరిగి తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.8500 కోట్లు మంజూరు చేసి మూడేళ్లు గడిచిందని, అందుకు వైసీపీ ప్రభుత్వం మొదటి విడతగా మ్యాచింగ్ ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన రూ.2500కోట్ల స్వచ్ఛభారత్ నిధులు ఆగిపోయాయన్నారు. 2014-19లో తాను ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్రానికి 11 లక్షల ఇళ్లను మంజూరు చేయించానన్నారు. అయితే మా మీద కక్షతో వైసీపీ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా స్వచ్ఛభారత్ నిధులను కేటాయించిందని త్వరలో మ్యాచింగ్ ఇచ్చి పూర్తిస్థాయిలో నిధులను అందిపుచ్చుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధికి మరో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయింపు జరుగుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు మరి కొద్ది రోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం తరహాలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 30వేల టిడ్కో గృహాలు మంజూరైతే ఆత్మకూరుకు 1056 ఇళ్లను మంజూరు చేయించినట్లు చెప్పారు. టిడ్కో కాలనీల్లో రామాయాలు నిర్మించడం చాలా సంతోషదాయకమన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు బీపీసీఎల్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టులు రావడం గర్వకారణంగా ఉందన్నారు. మన రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఇతోధికంగా నిధులిస్తూ సహకరిస్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టులకు రూ.9వేల 400కోట్లు మంజూరు చేసిందన్నారు. జిల్లాలోని పాటూరు వీవర్స్ క్లస్టర్‌లోని 200 కుటుంబాలకు రూ.78 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ సౌరవిద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని ఎంపీ చెప్పారు.

అనంతరం బీసీ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులతో మంత్రులు ముఖాముఖీగా మాట్లాడి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటర్ సత్యనారాయణ, డైరెక్టర్ మాధవీలత, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఆర్‌అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పీఆర్ ఎస్ఈ అశోక్‌కుమార్, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, ప్రిన్సిపాల్ రమ్యశ్రీ, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పాలనలో ఏటిగట్లను పట్టించుకోని జగన్

## నేడు చంద్రబాబు పాలనలో బలోపేతానికి చర్యలు - మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో గోదావరి ఏటిగట్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, నేడు చంద్రబాబు పాలనలో అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలంలో గోదావరి ఏటిగట్టు పటిష్టత పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దొడ్డిపట్ల గ్రామంలో మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడారు. గోదావరికి వరద వస్తే బూరుగుపల్లి వద్ద ఏటిగట్లకు గండ్లు పడి పది, పన్నెండు మండలాలు ముంపునకు గురవుతాయనే అంచనాతో 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ముందస్తుగా రూ 6 కోట్లు నిధులు మంజూరు చేయించి గ్రోయిన్స్ నిర్మాణంతో అడ్డుకట్ట వేశామన్నారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో ఏటి గట్ల పటిష్టతక రూపాయి వ్యయం కూడా చేయలేదు. తట్టమట్టి పనులకూ నోచుకోకపోవడంతో వరద వచ్చిన సమయంలో బలహీనంగా ఉన్న గట్లు వద్ద గండ్లు పడకుండా గట్టు వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు, యువకులు కలిసి రెండు, మూడు రోజులు రాత్రింబవళ్లు కాపలా కాసి ట్రాక్టర్లపై ఇసుక, సంచులు, బాదులు వంటివి సమకూర్చుకొని కాపాడుకున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని....నిధుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు.. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు అత్యంతం ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆనాడు జగన్‌కు 151 సీట్లు ఇచ్చి అధికారం కట్టబెడితే అన్ని రంగాలను సర్వనాశనం చేసి వదిలిపెట్టాడని, నేడు ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా అభివృద్ధి, సంక్షేమం దిశగా సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తూ, పవన్ కళ్యాణ్ తోడు, ప్రధాని మోదీ అండతో మంచి పాలన అందిస్తున్నారనే విషయం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డెక్కి పోరాటం చేస్తేనే గాని వరద సాయం అందేది కాదని, నేటి కూటమి ప్రభుత్వంలో వరద నీరు గడప వద్దకు వస్తుందని తెలిసిన వెంటనే సాయం అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇరిగేషన్ అత్యవసర పనులు నిమిత్తం సీఎం చంద్రబాబు మంజూరు చేసిన రూ. 320 కోట్ల నిధుల పనులను మార్చి నెలాఖరులోగా పూర్తయ్యేలా దృష్టి పెట్టామన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ఏటిగట్లను బలోపేతం చేయడం, డ్రైన్ల పూడిక పనులు, గేట్లు, షట్టర్లు, లాకులు, రోప్‌లు వంటి అత్యవసర పనులను సరిచేస్తున్నామన్నారు. నాడు ఇరిగేషన్ శాఖలో 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లకు ఆమోదముద్ర వేస్తూ ఉద్యోగుల గౌరవాన్ని కాపాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం రాజకీయ ప్రేరేపితంగా 386 మంది ఇరిగేషన్ ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతుంటే, వాటి నుండి ఉద్యోగులను విముక్తులను చేశామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి ఏటిగట్టు కన్జర్వేషన్సీ ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, ఆరిమిల్లి రామశ్రీనివాసరావు, రుద్రరాజు సత్యనారాయణరాజు, బొప్పన హరికిషోర్, చిట్టూరి రామాంజనేయులు, చేగొండి రవిశంకర్, దేగల సత్తిపండు, తోలేటి చంటి, గుబ్బల మోహన్రావు, సేరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు సీఎం చంద్రబాబు ఆపన్న హస్తం

- జగన్‌ని కుటుంబ సభ్యులు, సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు
- వైసీపీకి భవిష్యత్ లేదని తెలిసే నేతలంతా పార్టీని వీడుతున్నారు
- మళ్లీ ముఖ్యమంత్రి అవుతానంటూ జగన్ పగటికలలు కంటున్నారు
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి




కొండపి (చైతన్యరథం): సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపన్న హస్తం అందిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి డోలా పంపిణీ చేశారు. 41 మందికి రూ.43 లక్షల విలువైన చెక్కులు, రూ. 8 లక్షల విలువైన ఎల్‌వోసీలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో వైద్య రంగాన్ని నాశనం చేశారు. జగన్‌ని కుటుంబ సభ్యులు, సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు. అందుకే నేతలంతా వైసీపీని వీడుతున్నారు. జగన్ మాత్రం మళ్ళీ ముఖ్యమంత్రి అవుతానంటూ పగటి కలలు కంటున్నారు. వైసీపీ పని అయిపోయింది. రానున్న రోజుల్లో వైసీపీ కార్యాలయాలకు టూ లెట్ బోర్డులు పెట్టడం ఖాయం. గత ఎన్నికల్లో ప్రజలు తనకు 11 సీట్లు ఎందుకిచ్చారో 11 నిమిషాలైనా జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈ దేశంలో సిద్ధాంతాలు, విలువలు లేని ఏకైక రాజకీయ పార్టీ వైసీపీనేని మంత్రి డోలా విమర్శించారు.

# అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తాం

## పురపాలక శాఖామంత్రి నారాయణ వెల్లడి




నెల్లూరు (చైతన్యరథం) : రాష్ట్రం లోని అన్ని మునిసిపాలిటీలను అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పి నారాయణ వెల్లడించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేటు వద్ద ఫ్లై ఓవర్‌పై పెయింటింగ్‌లను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఇష్టా రాజ్యంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో మరో మూడు నెలల్లో చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి చెప్పారు ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ నిబంధనలను చాలా వరకు సడలించామన్నారు. ఈ నెలాఖరులోగా ఐదంతస్తుల బిల్డింగ్ అనుమతులను సరళతరం చేస్తున్నామన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ యజమానులకు అధికారులతో ప్రమేయం లేకుండా అనుమతులను మంజూరు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రజలందరూ ప్రస్తుత నిబంధనల మేరకు బిల్డింగ్ అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరంలోని పార్కులన్నిటిని ఆధునికరించామన్నారు. డివైడర్లను ఏర్పాటు చేసి మొక్కలను పెంచి సుందరంగా తీర్చిదిద్దామని, వైసిపి ప్రభుత్వం వచ్చి వాటిని అడ్డగోలుగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. నెల్లూరు నగరంలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్లను ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు అమృత్ పథకం, స్వచ్ఛభారత్ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధికి మరో వెయ్యి కోట్ల నిధులు అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలు మరి కొద్ది రోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

### తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో

# నలుగురు అరెస్ట్

- సిట్ దర్యాప్తులో అక్రమాలు బట్టబయలు
- ఏఆర్ డెయిరీ పేరుతో కథ నడిపిన వైష్ణవీ డెయిరీ





తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై సీబీఐ చేపట్టిన విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. నెయ్యి సరఫరా చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పరాగ్ డెయిరీ, ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, బోలేబాబా డెయిరీ, ఆల్ఫా మిల్క్ ఫుడ్స్ సంస్థలకు సంబంధించిన కీలక వ్యక్తులను మూడు రోజులుగా తిరుపతిలో విచారిస్తోంది. విచారణకు సహకరించకపోవడంతో పాటు కల్తీ నెయ్యి ఘటనలో వారి ప్రమేయం ఉన్నట్టు ప్రాథమిక ఆధారాలు లభ్యం కావడంతో ఆదివారం నలుగురిని అదుపులోకి తీసుకుంది. భోలే బాబా డెయిరీకి (ఉత్తరాఖండ్) నాడు డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ(పూనంబాక) సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఏఆర్ డెయిరీ (దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్‌లను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది.

సిట్ దర్యాప్తులో పలు అక్రమాలు బట్టబయలయ్యాయి. నెయ్యి సరఫరాలో అడుగడుగునా ఉల్లంఘనలు జరిగినట్లు వెల్లడయింది. ఏఆర్ డెయిరీ పేరుతో వైష్ణవి డెయిరీ ప్రతినిధులు నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్నారు. ఏఆర్ డెయిరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి వైష్ణవి డెయిరీ టెండర్ కథ నడిపింది. రూర్కీలోని భోలే బాబా డెయిరీ దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డెయిరీ దొంగ రికార్డులు సృష్టించింది. భోలే బాబా డెయిరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేదని విచారణలో అధికారులు తేల్చారు. సమగ్ర విచారణతో అక్రమాలను గుర్తించిన దర్యాప్తు బృందం...మూడు డెయిరీలకు చెందిన నలుగురిని అరెస్టు చేసింది.

గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని, జంతు కళేబరాల అవశేషాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. లడ్డూ కల్తీ వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తిరుమల లడ్డూల తయారీకి టీటీడీ రోజుకు 15 వేల కిలోల ఆవు నెయ్యి వినియోగిస్తుంది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ కిలో నెయ్యి రూ.320 చొప్పున సరఫరా చేసేలా టెండర్ ఖరారు చేసుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కల్తీ భాగోతం వెలుగు చూసింది. గత ఏడాది జూలై 8న 8 ట్యాంకర్లు రాగా అందులో 4 ట్యాంకర్ల నెయ్యిని పరీక్షల కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అపవిత్ర పదార్థులు నెయ్యిలో కలిసినట్లు జులై 17వ తేదీన ఎన్‌డీబీబీ ల్యాబ్ నివేదికలో వెల్లడయింది.

ఈ నేపథ్యంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మారిన వ్యవహారంపై పూర్తిస్తాయి విచారణ కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో పూర్తిస్థాయి విచారణకు ప్రత్యేక బృందం (సిట్) ఏర్పాటైంది. కేంద్ర, రాష్ట్ర అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఐదుగురు సభ్యులతో కూడిన విచారణ బృందంలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఒకరు ఉన్నారు. దర్యాప్తు బృందంలో ఏపీ ప్రభుత్వం తరపున గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీ, సీబీఐ తరపున హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, విశాఖ ఎస్పీ మురళి తో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ సలహాదారు డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా ఉన్నారు. దర్యాప్తు బృందం గత ఏడాది విచారణ ప్రారంభించింది.

గతేడాది నవంబర్‌లో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం పలు దపాలుగా విచారణ నిర్వహించింది. ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం సభ్యులు తిరుమల, తిరుపతితో పాటు నెయ్యి సరఫరా చేసిన తమిళనాడులోని దుండిగల్ ప్రాంతంలో ఉన్న ఏఆర్ డెయిరీలో విచారణ నిర్వహించారు. మూడు రోజులుగా దర్యాప్తు బృందం సభ్యుడు సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు తిరుపతిలో మకాం వేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు. నెయ్యి సరఫరాకు టీటీడీతో ఒప్పందం చేసుకున్న ఏఆర్ డెయిరీ పలు అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఉత్పత్తి సామర్థ్యానికి మించి ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడానికి ఉత్తరాదికి చెందిన పలు డెయిరీ సంస్థల నుంచి నెయ్యి కొనుగోలు చేసినట్లు గుర్తించిన సీబీఐ బృందం ఏఆర్ డెయిరీకి సహకరించిన సంస్థల ప్రతినిధులను అదుపులోకి తీసుకుని విచారించి, తాజాగా అదుపులోకి తీసుకుంది. సోమవారం వీరిని కోర్టులో హాజరుపరిచే అవకాశముంది.

# జ్యోతి యర్రాజీ విజయం ఏపీకి గర్వకారణం

- మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో గోల్డ్ మెడల్
- మెడల్ అందజేసి అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు
- ఐఓఏ ప్రెసిడెంట్, సభ్యులతో కలిసి పోటీలు వీక్షించిన శాప్ ఛైర్మన్
- ఏపీలో అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీ రూపొందిచామని వివరించిన రవినాయుడు






డెహ్రాడూన్ (చైతన్యరథం): ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించిన ఏపీ అథ్లెట్ జ్యోతి యర్రాజీ విజయం తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. జాతీయ క్రీడాపోటీల్లో భాగంగా ఆదివారం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో జరిగిన అథ్లెటిక్స్ పోటీలను ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శాప్ ఛైర్మన్ వీక్షించారు. ఈ సందర్భంగా మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీని శాప్ ఛైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి దేశవ్యాప్తంగా రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ఇనుమడింపజేశారని, మీ విజయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి క్రీడాకారులందరికీ స్ఫూర్తిదాయంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన పతకాల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని అథ్లెట్ జ్యోతి యర్రాజీకి మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు పురుషుల 400 మీటర్లు, మహిళల 400 మీటర్ల హర్డిల్స్ పోటీలను శాప్ ఛైర్మన్ వీక్షించారు. అనంతరం జాతీయ క్రీడల్లో వివిధ పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులను సైతం శాప్ ఛైర్మన్ ప్రత్యేకంగా కలిసి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

### క్రీడలకు సీఎం చంద్రబాబు పెద్దపీట

క్రీడలకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం చంద్రబాబు క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు. జాతీయ పోటీల్లో భాగంగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష, ఐఓఏ సభ్యులతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహించిన స్పోర్ట్స్ ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న స్పోర్ట్స్ పాలసీని వివరించారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. దానిలో భాగంగానే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## సింహపురివాసుల చిరకాల వాంఛ

# త్వరలోనే నెల్లూరుకు ఎయిర్ పోర్టు నిర్మాణం

### మంత్రులు ఫరూక్, నారాయణ వెల్లడి



నెల్లూరు, (చైతన్యరథం) : జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన నెల్లూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరలోనే చేపడతామని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర మైనారిటీలు, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సంయుక్తంగా పేర్కొన్నారు. జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు వచ్చిన ఇంచార్జ్ మంత్రి జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణతో పాటు జిల్లాలోని ఇతర శాసనసభ్యులు, నాయకులతో కలసి పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో నెల్లూరు రూరల్, సర్వేపల్లి, కావలి, కందుకూరు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ లతో జిల్లా అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గతంలోనే జిల్లాకు మంజూరైన నెల్లూరు (దగదర్తి)ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే సేకరించిన 750 ఎకరాల్లో రన్ వే నిర్మాణానికి ఉన్న అవకాశాల గురించి సమావేశము నుండే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. వాటిని పరిశీలించడానికి ప్రత్యేక బృందాన్ని పంపిస్తామని తెలిపారని వివరించారు. అదేవిధంగా కావలి నియోజకవర్గంలో బిట్రగుంట రైల్వేకి సంబంధించిన 950 ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని, అందులో లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయవలసిందిగా కావలి ఎమ్మెల్యే కోరారని, అందుకు ఉన్న అవకాశాలను స్టడీ చేయవలసిందిగా కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# నెత్తురోడిన దండకారణ్యం!

## ఛత్తీస్‌గఢ్‌లో భీకర ఎన్‌కౌంటర్: 31 మంది మావోలు మృతి

- కాల్పుల్లో ఇద్దరు జవాన్లు వీరమరణం
- ఛత్తీస్‌గడ్ చరిత్రలో రెండో పెద్ద ఎన్‌కౌంటర్
- మావోయిస్టులకు చావుదెబ్బ
- భద్రతా దళాల భారీ విజయం: అమిత్ షా



బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లా ఇంద్రావతీ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. ఆ ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు.


ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు భద్రతా సిబ్బంది.. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్‌తోపాటు స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన వారని వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. వీరిని ఆసుపత్రికి తరలించామన్నారు. అయితే వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించామని ఐజీ సుందర్ రాజ్ చెప్పారు. ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బీజాపూర్ జిల్లాల్లోని ఇంద్రావతి జాతీయ పార్క్ సమీపంలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో దాదాపు ఐదు గంటల పాటు ఇరు వైపులా హోరా హోరీ కాల్పులు జరిగాయి. అనంతరం ఘటన స్థలంలో 31 మావోయిస్టుల మృత దేహాలను భద్రతా సిబ్బంది గుర్తించారు. అలాగే సంఘటన స్థలంలో ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో వివిధ ప్రాంతాల్లో.. పలు సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 81 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, ఈ ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.

2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని ఈ ఏడాది జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్న నేపథ్యంలో నక్సల్ ఏరివేత ఆపరేషన్లు వేగవంతమయ్యాయి. నిషేధిత మావోయిస్టులకు ఈ ఎన్‌కౌంటర్‌తో చావు దెబ్బ తగిలిందని చెప్పక తప్పదు. ఇటీవలి కాలంలో కేంద్ర బలగాలు మావోయిస్టులను ఏరివేసే కార్యక్రమాన్ని మరింతగా ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఇటీవలి కాలంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఎన్ కౌంటర్‌ల్లో పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు.

### భద్రతా దళాల భారీ విజయం: అమిత్ షా

బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. మానవ వ్యతిరేక నక్సలిజంను అంతమొందించడంలో ఇద్దరు ధైర్యశీలురైన జవాన్లను కోల్పోయాం అని తెలిపారు. ఇటువంటి అమరవీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మరణించిన జవాన్ల కుటుంబ సభ్యులకు అమిత్ షా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఇక, 2026 మార్చి 31 లోపే దేశంలో నక్సలిజంను రూపుమాపుతామని పునరుద్ఘాటించారు. తద్వారా దేశంలో ఏ పౌరుడు నక్సలిజం కారణంగా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.





విశాఖపట్టణంలో ఆదివారం భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , రాజాం శాసనసభ్యులు కొండ్రు మురళి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ



# నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

◆ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హామీ

విజయనగరం (చైతన్యరథం) : గజపతినగరం నియోజకవర్గం పెదమానాపురం గ్రామంలో 3వ రైల్వే లైన్ ఏర్పాటుతో నిర్వాసితులుగా మారిన 32 కుటుంబాల నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందని విజయనగరం ఎంపీ. కలిశెట్టి అప్పలనాయుడు హామీ ఇచ్చారు. ఆదివారం నిర్వాసితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారంతో పాటు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, 2020 సంవత్సరంలో అప్పటి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం అందజేస్తున్నారని, ఇప్పటి లెక్కల ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని నిర్వాసితులు కోరారు. గతంలో ఇదే సమస్యపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సమస్యను ఆర్డీవోతో చర్చించారని. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ వారికి వివరించారు. అవసరమైతే ఇదే విషయమై మంత్రి కొండపల్లితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించి పరిష్కారం చూపుతామని ఎంపీ తెలిపారు.

# మెగా సిబ్బందిపై ఎమ్మెల్యే పులవర్తి ఆగ్రహం

◆ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి, (చైతన్యరథం) : తిరుపతి – అనంతపురం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో దారి లేక పలు పంచాయతీలు, గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పలు పంచాయతీలకు దారి కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చిన నేషనల్ హైవే అధికారులు, మెగా సంస్థ సిబ్బంది దాని పక్కన పెట్టేశారు. దారి సమస్య తీవ్రం కావడంతో పంచాయతీ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి రోడ్డు సమస్యను పరిశీలించారు. భాకరాపేట ఘాట్ రోడ్డు లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. భాకరాపేట ఘాట్ రోడ్డులో నేషనల్ హైవే అధికారులు మెగా సంస్థ సిబ్బందితో కలిసి రెండు నెలల క్రితం ఘాట్ రోడ్డును పరిశీలించారు. ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణ గురించి అధికారులు,మెగా సంస్థ సిబ్బందికి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఘాట్ రోడ్డులో తూతు మంత్రంగా పనులు చేశారు. దీనితో మెగా సంస్థ సిబ్బంది పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిన్నగొట్టిగల్లు మండలంలోని పలు పంచాయతీల రోడ్డు సమస్యను ప్రజల సమక్షంలోనే సత్వరమే పరిష్కరించాలని నేషనల్ హైవే అధికారులను, మెగా సంస్థ సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నేషనల్ హైవే అధికారులు, మెగా సంస్థ సిబ్బంది. పలు పంచాయతీల రోడ్డు సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పలు పంచాయితీల ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదల గృహనిర్మాణాలకు సొంత నిధులతో సాయం

-సమస్యలు తెలుసుకున్న మాలేపాటి

దగదర్తి, (చైతన్యరథం) : దగదర్తి మండలం, పెదపుత్తెడు పంచాయతీ హరిజనవాడ మరియు ప్యాడిసన్ పేట గ్రామాలలో ఆదివారం ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటకీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయాగ్రామ వాసులు రవీంద్ర నాయుడును ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా అక్కడి వారికి గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంట్, పైపులు రవీంద్ర నాయుడు తన సొంత నిధులతో అందించారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా ప్రకాశించాలి

◆ మంత్రి గొట్టిపాటి పిలుపు

ఒంగోలు, (చైతన్యరథం) : ఒంగోలులో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు,ఉగ్ర నరసింహ రెడ్డి గారు, ముత్తుముల అశోక్ రెడ్డి , ఎం ఎం కొండయ్య గారు,బిఎన్ విజయ్ కుమార్. మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, జెడ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ విద్యా, రెవిన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ శాఖలతో సహా అన్ని శాఖల పనితీరుపై సమీక్ష మరియు జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై భవిష్యత్తులో ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన సమగ్ర కార్యాచరణపై,పలు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయడం ఖచ్చితంగా ప్రకాశం జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

# త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ

◆ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయం

నెల్లూరు, (చైతన్యరథం) : నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీఅధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పార్టీ నూతన కార్యాలయం కోసం స్థల సేకరణ, నిర్మాణం, జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, పిఏసిఎస్ త్రిసభ్య, ఏఎంసీ, దేవాలయాలు మరియు జిల్లాలో ఉన్న ఇతర నామినేటెడ్ పదవుల నియామకం, తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నామినేటెడ్ పోస్టులు, దేవాలయ కమిటీలు త్వరలో భర్తీ చేయాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపాలని శాసనసభ్యులను కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ఎంఎండీ ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర , కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గెలుపు తీరంలో పేరాబత్తుల

- టీడీపీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కూటమి అగ్రనేతలు
- రాజమహేంద్రవరం, అమలాపురం, తూర్పుపశ్చిమ ఏలూరు జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం
- ప్రథమ ప్రాధాన్యత ఓటేయాలని విన్నపం



ఉభయ గోదావరి జిల్లాలు, (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్ధి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజకవర్గం తణుకు టౌన్ 4,5 వార్డుల్లో తిరుగుతూ ప్రతి ఒక్క ఓటరును కలిసి కూటమి అభ్యర్ధిని గెలిపించవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్కరిని కరపత్రాలు ఇస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి.నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అందుకే కూటమి ప్రభుత్వాన్ని డబల్ ఇంజన్ సర్కాన్ని ఢిల్లీలో గెలిపించారని. విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖరం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపుకు సహకరించిన మీకు రాజశేఖర్ గెలుపుకు తిరుగే లేదని. భారీ మెజార్టీతో బత్తుల రాజశేఖర్ విజయం సాధించాలని 4,5 వ వార్డుల్లో ప్రతి ఓటర్ను కలిసి రాష్ట్ర జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షులు రాజశేఖర్ బిజెపి టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే బుచ్చియ్య ఆధ్వర్యంలో....**



రాజమహేంద్రవరం: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల MLC ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం ఆదివారం ఉదయం బొమ్మూరులో టీడీపీ జనసేన, బీజేపీ కూటమి సభ్యుల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్స్ ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు మత్సేటి శివ సత్య ప్రసాద్ భీమరశెట్టి రమేష్, పలివెల సత్యనారాయణ,పిల్లా తనూజా, పితాని రాజు, రాయుడు అలేఖ్య, శ్రీను, రామసత్యం, రమణ, పితాని సత్తిబాబు, చిటికెన దుర్గా, బొండారి వర ప్రసాద్, కాసాని ప్రసాద్, కట్టా చిన్న, బూత్ ఇంచార్జ్ రాయుడు సునీల్, ఐటీడీపీ సభ్యులు సాంబారి సతీష్, నిమ్మన లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో**



కొత్తపేట: తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ విజయానికి సమష్టిగా కృషి చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి తమ ఓటును పేరాబత్తుల రాజశేఖర్‌కు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సత్యానందరావు కోరారు. పట్టభద్రుల సమస్యలపై రాజశేఖర్ పోరాడతారని కావునా ఆయనను శాసనమండలికి పంపించాలని సత్యానందరావు పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో**

రామచంద్రపురం: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం రాజగోపాల్ సెంటర్లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌ను ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నరసాపురంలో....**



నియోజకవర్గం మొగల్తూరు మండలం మొగుల్తూరులో ఈస్ట్, వెస్ట్ గ్రాడ్యుయేట్ MLC అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరంని అత్యధిక మేజర్టీతో గెలిపించలాని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరుతూ వారి ఇంటికి వెళ్లి ప్రచారం చేసిన నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గం పరిశీలకులు గుత్తుల సాయి, నరసాపురం నియోజకవర్గం ఈస్ట్,వెస్ట్ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ MLC ఎన్నికల పరిశీలకులు సూర్యనారాయణ రాజు (మీసాల రాజు).. ఈ కార్యక్రమంలో NDA కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఉంగుటూరు నియోజకవర్గం,**



నారాయణపురం: ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుని ఎన్నిక సంధర్భంగా ఈరోజు ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యుడి కాంపు కార్యాలయంలో ఉంగు టూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన కూటమి కుటుంబ సభ్యుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధులుగా ఏలురు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రంకిశోర్, టీడీపీ నుంచి పరిశీలకులుగావచ్చిన వి సత్యన్నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ మండలాల అధ్యక్షులు కూటమి నాయకులు బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో అందరిని సమన్వయం చేసుకుంటూ కూటమి అభ్యర్ధి పేరబత్తుల రాజశేఖర్‌ను ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని దానికి బూత్ స్థాయి నుంచి అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.

**అమలాపురంలో....**



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం లోని 5 గ్రామాలలోఎమ్మెల్యే ఆనందరావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. విలస వెల్లి, భీమనపల్లి, సన్నవిల్లి, గొల్లవిల్లి ఉప్పలగుప్తం గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడులో...**



ప్రత్తిపాడు: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఏలేశ్వరం (మండలం) ఎన్. కన్వెన్షన్ లో గ్రాడ్యుయేట ఎమ్మెల్సీ ఎన్నికల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజక వర్గ పరిశీలకులు మెట్ల రమణ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తోందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే నాయకులు కూటమి నాయకులుగా ఉండటం రాష్ట్ర యువత చేసుకొన్న అదృష్టం అన్నారు. మరో విశిష్ట అతిధి నియోజక వర్గ ప్రత్యేక పరిశీలకులు గొంప కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం అద్భుతం అన్నారు. అలాంటి దూరదృష్టి గల నాయకులు ముఖ్యమంతి గా ఉండటం వలనే యువత భవిష్యత్ బాగుంటుంది అన్నారు. దావోస్ వేదికగా రాష్ట్రానికి అనేక కంపెనీలను ఆహ్వానించిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం అవుతుందని, తద్వారా యువత కి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించి యువత కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులు కీలక భూమిక పోషించాలి

◆ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పిలుపు

◆ ఆలపాటి అనుభవం, ఆలోచనా విధానం యువతకు ఎంతగానో ఉపకరిస్తుంది

చిలకలూరిపేట (చైతన్యరథం): గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీకి భారీ మెజారిటీ రావడంలో ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 'పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలు-ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై జరిగిన సమావేశం, పట్టణంలోని బూత్ ఇన్ ఛార్జ్‌లు, ఎన్నికల సమన్వయకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో మాదిరే, పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులు ముఖ్యభూమిక పోషించాలని కోరారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అనుభవం.. ఆలోచనా విధానం యువత, ఉపాధ్యాయులకు ఎంతగానో మేలు చేస్తుందని తెలిపారు. అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుందని, ప్రజలకు మంచి సంక్షేమం అందుతుందని, కేంద్రంలో మోదీ.. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం దేశానికి ఎంతగానో మేలు చేస్తుందని అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులను ఎవరు ఇబ్బంది పెట్టాలని చూసినా ఊరుకోనని, వారికి అన్నివేళలా అండగా ఉంటానని పుల్లారావు హామీ ఇచ్చారు. రాష్ట్రానికైనా, దేశానికైనా సరైన నాయకత్వం ఉంటేనే ప్రజలందరి జీవితాలు బాగుంటాయనే వాస్తవాన్ని ఉపాధ్యాయులు



గ్రహించాలన్నారు. వివేకం, విజ్ఞానంతో కూడిన నాణ్యమైన బోధన అందించడం ద్వారా ఉపాధ్యాయులు కూడా దేశ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారని పుల్లారావు కొనియాడారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో చాలీచాలని జీతంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, తమ పరిధి, మేథస్సు పెంచుకునే ప్రయత్నాలు కూడా చేయాలని, కూటమి ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ సన్నద్ధతపై ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**యువత భవిత, రాష్ట్రం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం గురించి చెప్పండి**

ఎమ్మెల్సీ ఎన్నికలను బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ఓటర్ల సమన్వయకర్తలు సీరియస్‌గా తీసుకోవాలని, కొద్దిపాటి అలసత్వం కూడా లేకుండా అప్రమత్తంగా పనిచేయాలని పుల్లారావు సూచించారు. ముఖ్యంగా యువత ఆలోచనలు గ్రహించి, వారిభవిత కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణతో, యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు, రాష్ట్ర రూపురేఖలు మార్చేందుకు చంద్రబాబు పడుతున్న కష్టాన్ని అర్థయ్యేలా చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సమన్వయకర్తలపైనే ఉందని పుల్లారావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్విరాన్మెంట్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేన ఇన్‌చార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, ఇనగంటి జగదీష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దూమలా రవి, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పాలనతో యువత భవిష్యత్‌కు భరోసా

◆ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టీకరణ

వినుకొండ (చైతన్యరథం): కూటమి పాలనతో యువత భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. "కూటమి పాలనతోనే యువత భవిష్యత్తుకు భరోసా." ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం జీవీ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థికి ఓటు వేయడం నిరుద్యోగులకో ఉద్యోగ అవకాశాల తొలి మెట్టు అని తెలిపారు. ఆలపాటి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతారని, పట్టభద్రులు ఆయనకు ఓటు వేసి గెలిపించాలని జీవీ కోరారు.



## కంకిపాడు సర్పంచ్ బాకీ రమణ టీడీపీలో చేరిక

పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కంకిపాడు సర్పంచ్ బాకీ రమణతో పాటు పలువురు వైసీపీని వీడి ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కంకిపాడు గ్రామం నుండి టీడీపీలో చేరిన వారిలో చిరంజీవి, చిట్టూరి కోటయ్య, వడ్డాది లీల, వెంకాయమ్మ, రవి, కంకిపాటి రమేష్ , గుమ్మడి శ్రీను తదితరులు ఉన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పసుపు జెండా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యాక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

◆ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పిలుపు

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు పిల్లి మాణిక్యరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, కూటమీ అభ్యర్థి ఆలపాటి రాజాను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి అత్యధిక భారీ మెజార్టీని అందించే దిశగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఓటు వేసే విధానాన్ని ప్రతి ఒక్క ఓటరుకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన కూటమి ప్రభుత్వం. నాయకులు, కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరి ఓటు కూటమికి పడేలా కృషి చేయాలి అన్నారు. ప్రతిరోజు మీకు కేటాయించిన 30 మంది ఓటర్లను కలిసి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించాలి అని అన్నారు. జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు మరియు మేధావులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అని అన్నారు. అత్యధిక ఓట్లు మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. ప్రతిభావంతులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును



వినియోగించుకోవాలి ఇచ్చిన ప్రతి ఒక్క హామీ రానున్న రోజుల్లో అమలు చేస్తాం. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిన జగన్మోహన్ రెడ్డి విద్యావంతులను ఉద్యోగాలు లేకుండా చేసింది జగన్.. విద్యావ్యవస్థల్ని నాశనం చేసిన ఘనత గత ప్రభుత్వానికే చెందుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అన్నారు. ప్రతిభావంతులు, మేధావులు అందరూ కూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమీ ప్రభుత్వానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో టీ ఆలపాటి రాజా గారిని గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, కానూరి కిషోర్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం

◆ పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫంక్షన్ హాల్‌లో జగ్గయ్యపేట మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సత్యంబాబు అధ్యక్షతన నిర్వహించిన జగ్గయ్యపేట మండల నూతన ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం ఆదివారం జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. జగ్గయ్యపేట మండలం అధ్యక్షులుగా బండారు రవి, సెక్రెటరీ సగ్గుల పురుషోత్తం, ట్రెజరర్ కంభంపాటి మోహన్‌ను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న రామ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.







మంత్రి ఆనం ఆధ్వర్యంలో

# అభివృద్ధి పనులకు అంకురార్పణ

◆ఆత్మకూరులో కోలాహలం

◆పదేళ్ల తరువాత తిరిగొచ్చిన పండుగ సందడి

◆తరలివచ్చిన మంత్రులు

ఆత్మకూరు, (చైతన్యరథం) : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరుకు లో ఆదివారం కోలాహలంగా మారింది. దాదాపు పదేళ్ల తరువాత పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆనం రామనారాయణ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల జాతరకు మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ ఎండి ఫరూక్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాలతో మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి ఆత్మకూరు ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు. ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.



# బీసీ హాస్టల్ భవనం ప్రారంభం

◆పాల్గొన్న సీనియర్ మంత్రులు

ఆత్మకూరు, (చైతన్యరథం) : నెల్లూరు జిల్లా, ఆత్మకూరు పట్టణంలో ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, సహచర మంత్రులు, ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# నెల్లూరు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం

◆ అధ్యక్షత వహించిన అబ్దుల్ అజీజ్

◆పలు అంశాలపై చర్చ




నెల్లూరు, (చైతన్యరథం) : నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పార్టీ నూతన కార్యాలయంం కోసం స్థల సేకరణ, నిర్మాణం, జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, పిఏసిఎస్ త్రిసభ్య, ఏఎంసీ, దేవాలయాలు జిల్లాలో ఉన్న ఇతర నామినేటెడ్ పదవుల నియామకం, అధ్యక్షుడి అనుమతితో మరికొన్ని అంశాలు అజెండా గా సమావేశం సాగింది. కార్యక్రమంలో మంత్రులు ఎంఎండీ ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర యాదవ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు పాల్గొన్నారు.

**పదవుల నామినేషన్‌పై అధిష్టానానిదే నిర్ణయం**

నామినేటెడ్ పదవుల విషయంలో అన్ని రకాలుగా చర్చించామని, కులాలు ఇతర అంశాలను బేరీజు వేసి జాబితా తయారు చేసి మంత్రులకు అందజేశామని టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. మే నెలలో కడపలో జరగబోయే మహానాడు, నూతన కార్యాలయ నిర్మాణం గురించి చర్చించామన్నారు. ఖజానా ఖాళీగా ఉన్న, ఉన్న వనరులను సమకూర్చుకొని జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గురించి చర్చించామన్నారు.



# జాతీయ రహదారిపై ప్రమాదాలు అరికట్టండి

◆అల్లీనగరం బీసీ హాస్టల్‌ను, జిల్లా పరిషత్ పాఠశాలగా మార్పు చేయండి

◆జడ్పీ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

ఒంగోలు, (చైతన్యరథం) : ఒంగోలు పట్టణంలోని కలెక్టర్ భవనంలో నిర్వహించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పీ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరోలు మండలం, అల్లీనగరం గ్రామంలో ఉన్న బీసీ వసతి గృహాన్ని, జిల్లా పరిషత్ పాఠశాలగా మార్పు చేయాలని కోరగా, సంబంధిత మంత్రి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా 544 జాతీయ రహదారి పై జరుగుతున్న వరుస ప్రమాదాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ సంఘటనల పై స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..

# విజయం అంటే ఒక గమ్యం కాదు నిరంతర ప్రయాణం

◆వివేకానంద విద్యా సంస్థలు దినదినాభివృద్ధి చెందాలి

◆ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం) : చదువు పరీక్షల కోసం మాత్రమే కాదు. జీవితాన్ని నిర్మించుకోవడానికి ఒక శక్తివంతమైన ఆయుధమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో జరిగిన వివేకానంద విద్యా సంస్థల 28వ వార్షికోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివేకానంద విద్యా సంస్థల ఫౌండర్స్ రాధాకృష్ణ, ఉషారాణి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సామాజిక సేవకు సంబంధించి ప్రదర్శించిన షార్ట్ ఫిల్మ్ విద్యార్థులను అలరించింది. వేదికపై ఆశీనులైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివేకానంద విద్యా సంస్థల డైరెక్టర్ దినేష్ గజమాలతో ఘన సన్మానం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితానికి ఒక బలమైన పునాదిని నిర్మించే సమయమన్నారు. జీవనం వేరు జీవితం వేరని రెండిటినీ సమన్వయం చేసుకొంటూ ముందుకు సాగాలని ఆమె విద్యార్థినీ, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విజయం అంటే ఒక గమ్యం కాదు నిరంతర ప్రయాణమని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నిరంతర అభ్యాసం అవసరమన్నారు. పరాజయానికి భయపడవద్దని అది విజయానికి పునాది లాంటిదన్నారు. ప్రతి విజయం వెనుక ఎన్నో అపజయాలు ఉంటాయి. ఓడిపోయినా తిరిగి లేచే తత్త్వం మీలో ఉండాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాటలతో విద్యార్థులు ఉత్తేజ భరితులై కేరింతలు కొట్టారు. వ్యక్తిగత విజయమే కాదు, నలుగురికి సహాయపడే సేవా దృక్పథం అలవర్చు కోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులుగా వున్న మీరందరూ సమాజాన్ని మార్చే నాయకులుగా, శాస్త్రవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు స్కిల్స్‌ను మెరుగు పరుచుకుంటేనే పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లగలమన్నారు. విద్యా బుద్ధులు నేర్పి మిమ్మల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు పడే తపనను అర్థం చేసుకోగలిగితే.. మీ పేరెంట్సే మీకు రోల్ మోడల్ అవుతారని హితోపదేశం చేశారు. లక్ష్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వివేకానంద విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశీర్వచనాలు అందచేశారు.



# ఏడు రోజుల్లో పనులు పూర్తి కావాలి

◆ఎమ్మెల్యే దామచర్ల ఆదేశం

◆కొత్త మార్కెట్ రోడ్డు పనుల పరిశీలన

ఒంగోలు, (చైతన్యరథం) :ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్ రోడ్డు పనులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పరిశీలించారు. ఆదివారం కర్నూల్ రోడ్డు నుండి కొత్త మార్కెట్‌కు వెళ్లే సిమెంట్ రోడ్డు గత ఇరవై ఏళ్ళుగా కోర్ట్ వివాదాలతో అసంపూర్తిగా మిగిలిపోయింది. దాని వళ్ళ ఒక్క రోడ్డు నుండి వచ్చే పోయే వాహనాల వల్ల ప్రజల ఇబ్బందులను గమనించి సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగినది. ఈరోజు జరుగుతున్న పనులను శాసనసభ్యులు జనార్దన్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఈ రోడ్డు అసంపూర్తి వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఈరోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే డివైడర్ రోడ్డు, ఎలక్ట్రికల్ షిఫ్టింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేసి వచ్చే వారానికి ప్రజలకు అందుబాటులో వుంచాలన్నారు. రోడ్డుని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న నక్కల వాళ్ళు కూడా ఖాళీ చేసి మీకు ఇచ్చిన చోట వ్యాపారం చేసుకోవచ్చు కానీ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించకూడదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.










# అవయవదానంతో కొందరికి మరో జీవితం

**◆ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టీకరణ**

**◆అవయవదానంపై అవగాహన కోసం 5 కె, 3 కె, రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

ప్రొద్దుటూరు (చైతన్యరథం): అవయవదానంపై అందరికీ అవగాహన అవసరమని, అవయవదానంతో కొందరికి మరో జీవితం ప్రసాదించవచ్చని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ప్రొద్దుటూరులో కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కే, 3కే, 1.5కే రన్‌కు విశేష ఆదరణ లభించింది. స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని రైల్వే బ్రిడ్జ్ దగ్గర నుండి అవయవదానంపై అవగాహన కోసం నిర్వహించిన 5 కె, 3 కె, 1.5 కె రన్‌ను ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిఏ సాధు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. రన్ ఫర్ లైఫ్ నినాదంతో కొవ్వూరు రమేశ్ రెడ్డి పరుగు పందెం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని, పాల్గొన్న క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. రోటరీ క్లబ్ ద్వారా కూడా అవయవదానంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేశ్ రెడ్డి మాట్లాడుతూ తాను 2003లో లివర్, తర్వాత కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నానని, ఆరోగ్యంగా వున్నానని, నడక దారిలో తిరుమల కొండకు వెళ్లానని, విజయవాడ కనకదుర్గమ్మను నడక ద్వారా వెళ్లి దర్శించుకున్నానని వివరించారు. తనకు లివర్ అందించిన స్వప్న జ్ఞాపకార్థం తాను ప్రతి సంవత్సరం మార్చి 11న వైద్యశిబిరాలు, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. ప్రతిఒక్కరూ అవయవదానం చేసి మరి కొందరికి జీవితాన్ని ప్రసాదించాలని సూచించారు.

ఈ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే వరద వరదరాజులరెడ్డికి, విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ పరుగుపందెం పోటీలలో 5కె రన్ విభాగంలో అనిల్ కుమార్, శ్రీను, వెంకట్రామిరెడ్డి, 3కె రన్ బాయ్స్ విభాగంలో చంద్రశేఖర్, వెంకట లోకేష్, సుధీర్, గర్ల్స్ విభాగంలో లక్ష్మి శాంతి, అవంతి రాణి, కళ్యాణీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచి రూ.10 వేలు, 7 వేలు, 5 వేలు నగదు బహుమతి, 1.5కె విభాగంలో చెన్నకేశవరెడ్డి, భీమశంకర్ రెడ్డి, బాలన్న 7వేలు, 5వేలు, 3 వేలు నగదు బహుమతి గెలుపొందారు. పాల్గొన్న దాదాపు 3 వేల మంది క్రీడాకారులకు పతకాలు అందించారు.

# సమర్థ నాయకత్వంతో ఏపీలో అభివృద్ధి పరుగులు

**◆మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి స్పష్టీకరణ**

**◆నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లె**



పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, జగరాజుపల్లి, బ్రాహ్మణపల్లి, పుట్టపర్తి సాయి ఆరామం కళ్యాణ మండపాల్లో ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ కుటుంబ సభ్యుల కుటుంబాలకు చెందిన పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు నడుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాల్లోనే గ్రామాల్లో సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సొమ్ముతో జగన్ ప్రభుత్వం విలాసవంతమైన కార్యక్రమాలను చేపట్టడం వల్లే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కిస్తూనే ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న సమర్థుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఈ ఎనిమిది మాసాల్లోనే పెన్షన్ల పెంపుతో పాటు జగన్ పాలనలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, 16వేల టీచర్ పోస్టులను భర్తీ చేసే విధంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రైతులకు పంట పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు అన్నదాత సుఖీభవ కింద అందించే కార్యక్రమాన్ని కూడా చేపడుతోందని వెల్లడించారు. అంతేకాకుండా ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం కార్యక్రమం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. మంచి చేసే కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కొత్త చెరువు ,పుట్టపర్తి , బుక్కపట్నం టిడిపి మండల కన్వీనర్లు విజయకుమార్ శ్రీనివాసులు ,రామకృష్ణ , సాలెక్కగారి శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, శ్రీ రామ్ నాయక్ ,బొమ్మయ్య, జయప్రకాష్, బేకరీ నాయుడు , గంగాధర్ నాయుడు, రామారావు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సవితను సన్మానించిన టీడీపీ నేతలు

బద్వేల్ (చైతన్యరథం): కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత నెల్లూరు వెళుతూ మార్గమధ్యంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వారు చర్చించారు. అనంతరం అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, బద్వేల్ 33వ వార్డ్ ఇంచార్జ్ మిత్తికాయల రమణ, నరసింహనాయుడు, లాయర్ ప్రసాద్, కళాశాల ఏవో మన్యం సుధాకర్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, కొండూరు సర్పంచ్ సుధా భారీ ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి సవితను ఘనంగా సన్మానించారు.

# సమాజ రుగ్మతలపై రచయితలు కలం ఎక్కుపెట్టాలి

**◆శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి వెలుదండ నిత్యానందరావు పిలుపు**

కడప: సమాజంలోని రుగ్మతలను ప్రశ్నిస్తూ అభివృద్ధి దిశగా ప్రజలను సమాయత్తం చేయాల్సిన బాధ్యత రచయితలపై ఉందని శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. కడప నగరంలోని ఐఎంఏ హాల్లో వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం–రాయలసీమ భాగస్వామ్యం' అనే శీర్షికతో 2వ సాహిత్య సాంస్కృతిక మహాసభలలో ఆదివారం ముగింపు సభ కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు ప్రసంగిస్తూ సాహిత్య సంఘాలు ప్రజల్లో సాహితీ పిపాసను పెంచాలని, ప్రాంతీయ అభివృద్ధి నిమిత్తం చైతన్య స్పృహ రేకెత్తించాల్సిన



అవసరం ఉందన్నారు. పాలకులకు సరైన మార్గనిర్దేశం చేయడానికి మరింత ఉత్సాహంతో సానుకూల దృక్పథంతో సాహిత్య సంఘాలు కృషి చేయాలని అన్నారు. సభాధ్యక్షులు, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అస్తిత్వాన్ని చాటిచెప్పేలా ఈ రెండు రోజుల మహా సభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. రాయలసీమకు చెందిన భాష, చరిత్ర, సాహిత్యం, సంస్కృతి అంశాలపై అనేక పరిశోధన పత్రాలు సదస్సుల ద్వారా వెలుగు చూశాయన్నారు.

విశిష్ట అతిథి, సంఘం గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పేరుకు రాయలసీమ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి కూడా కవులు,కళా కారులు పాల్గొనడం, రాయలసీమ ఘనతను చాటడం హర్షణీయమన్నారు. సంఘం కోశాధికారి డా.కొప్పోలు రెడ్డి శేఖర్రెడ్డి స్వాగతం పలుకగా సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. ఉదయం డా.జానమద్ది హనుమచ్ఛాస్త్రి సభావేదికపై జరిగిన సదస్సుకు మైనార్టీ కార్పొరేషన్ ఈడీ డా.వల్లూ రు బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా కమర్షియల్ టాక్స్ అసిస్టెంటు కమిషనర్ వెరగుడి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాయలసీమ పత్రికా రంగంపై డా.తుమ్మలూరు సురేష్ బాబు, రాయలసీమ సినిమాపై భూమిరెడ్డి స్వరూపరాణి, రాయలసీమ సంస్కృతి,సంప్రదాయాలు అనే అంశంపై పుట్టా ఓబులేసు పత్రాలను సమర్పించారు. డాక్టర్ సిద్దమూర్తి రాజగోపాల్ రెడ్డి సమన్వయం చేశారు. వేమన, సుమతి, భాస్కర శతకాలలో పద్యపఠన పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

# దేశంలో ఉగ్ర దాడులకు కుట్ర?

- పశ్చిమ బెంగాల్‌లో అనుమానాస్పద రేడియో సంకేతాలు
- హామ్ రేడియో సంస్థ వెల్లడి



కోల్‌కతా: దేశంలో ఉగ్రదాడులకు కుట్ర జరుగుతున్నట్లు పశ్చిమ బెంగాల్‌లోని అమెచ్యూర్ హామ్ రేడియో సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. గత రెండు నెలలుగా (బంగ్లాదేశ్ యాసతో) ఉర్దూ, బెంగాలీ, అరబిక్ కోడ్ భాషల్లో అనుమానాస్పద రేడియో సిగ్నళ్లను తమ ఆపరేటర్లు గుర్తించినట్లు పేర్కొంది. కాగా బెంగాల్‌తో సరిహద్దులున్న బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు నెలకొనడం, పాక్‌తో ఆ దేశ అధికారులు సన్నిహితంగా ఉండడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆందోళనకర అంశమని అధికారులు పేర్కొన్నారు. మళ్లీ ఇటువంటివి వస్తే తమకు తెలియజేయాల్సిందిగా రేడియో ఆపరేటర్లకు సూచించారు.

గతేడాది డిసెంబర్‌లో హామ్ రేడియో ఆపరేటర్లు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిరాట్, బొంగావ్, దక్షిణ 24 పరగణాల్లోని స్లోని సుందర్బన్స్ ప్రాంతాల నుంచి.. ఉర్దూ, అరబిక్‌కు వాడి వివిధ కోడ్లలో మాట్లాడుకుంటున్నట్లు హామ్ రేడియో గుర్తించిందని సంస్థ అధికారులు పేర్కొన్నారు. మరికొన్నిసార్లు ఇతర భాషల్లోనూ సిగ్నల్స్ అందుతున్నాయన్నారు. అయితే, తాము తొలుత వీటిని పట్టించుకోలేదని అన్నారు. జనవరిలో జరిగిన గంగాసాగర్ మేళా సమయంలో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలు వినిపిస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో వెంటనే అప్రమత్తమై కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

ఈ కోడ్ భాషను డీకోడ్ చేయడానికి కోల్‌కతాలోని ఇంటర్నేషనల్ మానిటరింగ్ స్టేషన్ (రేడియో)కి సమాచారం పంపినట్లు బీఎస్ఎఫ్ అధికారి పేర్కొన్నారు. స్మగ్లర్లు, తీవ్రవాద గ్రూపుల చర్చల కోసం ఇటువంటి సంకేతాలను వినియోగించుకుంటారన్నారు. వీటిని ట్రాక్ చేయడం కష్టమయినప్పటికీ డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2002-03లో కూడా ఇదే విధంగా వచ్చిన అనుమానాస్పద సంకేతాలను ట్రాక్ చేసి.. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్ ప్రాంతం నుంచి అక్రమ రేడియో స్టేషన్లను నిర్వహిస్తున్న ఆరుగురు తీవ్రవాదులను అదుపులోకి తీసుకున్నామన్నారు. 2017లో బసిర్హట్లో మత ఘర్షణలు జరగడానికి ముందు హామ్ రేడియో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలను వినిపిస్తున్నాయని తెలిపినట్లు పేర్కొన్నారు. హామ్ రేడియో దేశ భద్రత విషయంలో అనేకసార్లు కీలక పాత్ర పోషించిందని అన్నారు.



## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

ఇంఫాల్: మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఇంఫాల్‌లోని గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు అందజేశారు. తొలిసారిగా ఆయన 2017లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి 2022లో సీఎంగా నియమితులయ్యారు. సీఎంగా రాజీనామా చేయడానికి ముందు బీరెన్ సింగ్.. ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్ర సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గత రెండేళ్లుగా మణిపూర్‌లోని మీటి, కుకి జాతుల మధ్య హింస కొనసాగుతున్నది.

రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తడంతో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్వరలో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన రాజీనామా చేయడం గమనార్హం. ఆరుగురు ఎమ్మెల్యేలు గల నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ) నేతలతో కాంగ్రెస్ పార్టీ నేతలు సంప్రదిస్తున్నారు.

మీటి, కుకి జాతుల మధ్య సమస్య పరిష్కారంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారని మేఘాలయ సీఎం కన్రాడ్ సంగ్మా ఆరోపించారు. మేఘాలయ సీఎంను మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా కొందరు అధికార బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరు కావాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## ఎల్‌జీ అపాయింట్‌మెంట్ కోరిన బీజేపీ

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడటంతో కొత్తగా ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాను కలుసుకునేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ మేరకు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఆదివారం లేఖ రాశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, సిటీకి చెందిన లోక్‌సభ ఎంపీలు సాధ్యమైనంత తర్వగా మిమల్ని కలుసుకోవాలని అనుకుంటున్నారని, వీలుచూసుకుని అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఆ లేఖలో వినయ్ కుమార్ సక్సేనాను సచ్‌దేవ కోరారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించి 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఆధికార పగ్గాలు చేపట్టనుంది. 70 అసెంబ్లీ స్థానాలకు మెజారిటీకి అవసరమైన 36 స్థానాలు సాధించడంలో ఆప్ విఫలమైంది. కేవలం 22 సీట్లతో చతికిలపడింది. బీజేపీ 48 సీట్లతో పూర్తి ఆధిక్యతను చాటుకుంది.

### పీఎం పర్యటన తర్వాతే..

కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన నుంచి తిరిగి రాగానే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు. కొత్త సీఎంగా ఎవరిని అధిష్ఠానం ఎంపిక చేస్తుందనే అంశంపై ప్రస్తుతం ఊహాగానాలు నడుస్తున్నాయి. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ తనయుడు పర్వేష్ వర్మ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ గెలుపొందారు.



## ఢిల్లీ సీఎం అతిషి రాజీనామా

- అసెంబ్లీ రద్దు

ఢిల్లీ: ఆప్ నాయకురాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఆదివారం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా లేఖను అందించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు ఎదురైన భారీ పరాజయం నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. అతిషి రాజీనామా చేసిన తర్వాత, ఢిల్లీ అసెంబ్లీ రద్దు అయింది. బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై ఆమె కల్కాజీలో 3,521 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మొత్తంగా 48 సీట్లు గెల్చుకుని భారీ విజయాన్ని సాధించింది. మరోవైపు ఈ ఎన్నికల్లో ఆప్ కీలక నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు ఓడిపోయారు.

గత సంవత్సరం అప్పటి ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో సహా దాదాపు అన్ని పార్టీల అగ్రనేతలు అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారు. ఆక్రమంలో అతిషిని అతిపెద్ద సంక్షోభంలో ఢిల్లీ సీఎంగా ఉండి ఇప్పటివరకు కొనసాగారు. ఈ సమయంలో ఆమె నాయకత్వం, వ్యూహాలు పార్టీకి చాలా కీలకం అయ్యాయి.

## ఢిల్లీ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

- ముగ్గురు విదేశీయుల అరెస్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు ఆదివారం భారీఎత్తున డ్రగ్స్ పట్టుకున్నారు. ఈ కేసులో దాదాపు రూ. 40 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ముగ్గురు విదేశీయులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు బ్రెజిల్ మహిళలు కాగా, ఒకరు కెన్యా వ్యక్తి ఉన్నారు. కస్టమ్స్ అధికారులు ఈ డ్రగ్స్‌ను క్యాప్సూల్స్ రూపంలో తరలిస్తున్న క్రమంలో వారిని చాకచక్యంగా పట్టుకున్నారు.

### కొకైన్‌తో నిండిన క్యాప్సూల్స్ స్వాధీనం

ఈ డ్రగ్స్‌ను నిందితులు తమ శరీరంలో నింపుకుని భారతదేశంలోకి అక్రమంగా రవాణా చేయడం కోసం ప్రయత్నించారు. ఈక్రమంలో తొలి అరెస్ట్ జనవరి 28, 2025న జరిగింది. ఆరోజు అరెస్టయిన బ్రెజిల్ మహిళ ప్రయాణం సావో పాలో నుంచి పారిస్ మీదుగా జరిగింది. 26 ఏళ్లను ఆమెను మెడికల్ ఇన్వెస్టిగేషన్ చేసి తన శరీరంలో 98 క్యాప్సూల్స్‌ను బయటకుతీసి, వాటిలో ఉన్న కొకైన్ రికవరీ చేశారు. దాని విలువ రూ. 12.99 కోట్లుగా అధికారులు అంచనా వేశారు.

### ఇంకో బ్రెజిల్ మహిళ

ఇదే తరహాలో జనవరి 24న మరొక బ్రెజిల్ మహిళను కూడా అధికారులు పట్టుకున్నారు. ఆ మహిళ కూడా సావో పాలో నుంచి పారిస్ మీదుగా ప్రయాణించడానికి వచ్చింది. ఆమె కూడా 100 ఓవల్ ఆకారపు క్యాప్సూల్స్‌ను తీసుకున్నట్లు ఒప్పుకుంది. ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఆమె నుంచి 802 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 12.03 కోట్లని ప్రకటించారు.



### కెన్యా వ్యక్తి అరెస్ట్

ఇక జనవరి 24న అడిస్ అబాబా నుంచి వచ్చిన కెన్యా వ్యక్తి కూడా దక్షిణ పశ్చిమ ఆసియా నుంచి అక్రమంగా కొకైన్‌ను తీసుకొచ్చాడు. అతన్ని అదుపులోకి తీసుకుని 67 క్యాప్సూల్స్ స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 996 గ్రాముల కొకైన్ బయటకు రాగా, దాని విలువ రూ. 14.94 కోట్లు ఉంటుందని అధికారులు అన్నారు.

### స్మగ్లింగ్ నెట్‌వర్క్

కస్టమ్స్ అధికారులు ఈ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత ఈ అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పరీక్షల్లో దీనిని హై ప్యూరిటీ కొకైన్‌గా నిర్ధారించారు. ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ద్వారా భారత్‌లోకి భారీగా కొకైన్ చేర్చేందుకు ప్రయత్నించారని కస్టమ్స్ పేర్కొంది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ఈ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసుల్లో రూ. 39.96 కోట్ల విలువైన 2.66 కిలోల కొకైన్‌ను భారత్‌లో సరఫరా కాకుండా నిలిపివేశారు.

## నేడు కుంభమేళాకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కుంభమేళా పర్యటన ఖరారైంది. సోమవారం ప్రయాగరాజ్‌కు వెళ్లనున్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించడంతో పాటు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. "రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం ఉదయం ప్రయాగరాజ్‌కు చేరుకుంటారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం, ప్రార్ధనలు చేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన 'డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు" అని రాష్ట్రపతి భవన్ వర్గాలు వెల్లడించాయి. ద్రౌపదీ ముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సీఎంవో వెల్లడించింది. గతంలో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయ్యారు.



## ఢిల్లీ ప్రజలను మభ్యపెట్టి పాలన సాగించారు

### కేజ్రీవాల్‌పై హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ విమర్శ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేస్తుంటారని ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. తమ అభివృద్ధి కోసం 27 ఏళ్ల తర్వాత బీజేపీకి పట్టం కట్టారు. ఢిల్లీ చరిత్రలోనే ఇదో చారిత్రాత్మక తీర్పు. కేజ్రీవాల్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపించింది. యమునా నదిని శుభ్రం చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదని అన్నారు.

# మారణహోమం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నారు


◆ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆయన ఇటీవల రష్యా అధ్యక్షుడితో ఫోన్‌లో మాట్లాడారు. ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. "ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఒకవేళ తాను 2022 నాటికి శ్వేత సౌధంలో ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అంతేకాదు గతంలో తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తుచేశారు. "నాకు పుతిన్‌తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం" అని వ్యాఖ్యానించారు.

ఇక ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్‌తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు.

ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్ కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. వచ్చేవారం మ్యూనిచ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్ స్కీతో భేటీ కానున్నారు.



# నమీబియా తొలి అధ్యక్షుడు సామ్ నుజోమా కన్నుమూత

నమీబియా వ్యవస్థాపక పితామహుడు, సౌతాఫ్రికా నుంచి నమీబియా విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య పోరాటానికి నేతృత్వం వహించిన మహనీయుడు, ఆ దేశ తొలి అధ్యక్షుడు సామ్ నుజోమా అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన వయస్సు 95 సంవత్సరాలు. అనారోగ్యంతో గత మూడు వారాలుగా ఆయన విండోక్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

నమీబియాకు 1990లో స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఆ దేశ తొలి అధ్యక్షుడిగా సామ్ నుజోమా పనిచేశారు. 1990 నుంచి 2005 వరకు 15 ఏళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఈ విషయాన్ని నమీబియా అధ్యక్ష భవనం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. సామ్ నుజోమా మరణం దేశానికి తీరని లోటు అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఆయన మరణవార్త దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపింది.

# అలస్కా ట్రయాంగిల్ ఓ మిస్టరీ!

◆ ఏటా 2 వేల మందికి పైగా అదృశ్యం

◆ ప్రతికూల వాతావరణమే కారణమా?

◆ తాజా ప్రమాదంలో 10 మంది మృతి

అమెరికాలోని అలస్కా ట్రయాంగిల్ ఒక అంతుచిక్కని ప్రదేశం. అక్కడ పర్యటించే వేలాది మంది జాడ కూడా దొరకదు. ఈ ప్రాంతంపై నుంచి ప్రయాణించే విమానాలు గల్లంతవుతున్నాయి. తాజాగా 10 మందితో ప్రయాణిస్తున్న విమానం గల్లంతవడంతో అలస్కా ట్రయాంగిల్ మరోసారి వార్తల్లోకెక్కింది. అమెరికాలోని అలస్కా రాష్ట్రంలో యాంకరేజ్, జునేయు, ఉట్కియాగ్వి మధ్య త్రికోణాకారంలో విస్తరించి ఉన్న ప్రాంతాన్ని అలస్కా ట్రయాంగిల్ అంటారు. ఎత్తయిన మంచుకొండలతో ఉన్న ఈ ప్రాంతంలో 1972 నుంచి పలు విమానాలు జాడ కోల్పోయాయి. ఈ ప్రాంతంలో పర్యటించే వేలాది మంది పర్యాటకులు ప్రతియేటా గల్లంతవుతున్నారు.

రోజుల తరబడి సాగే సెర్చ్ ఆపరేషన్లు విఫలమవుతున్నాయి. ఎంత వెతికినా గల్లంతైన వారి ఆచూకీ దొరకడం లేదు. 1972 నుంచి ఇప్పటివరకు అలస్కా ట్రయాంగిల్‌లో దాదాపు 20 వేల మంది ఆచూకీ లభించలేదు. ప్రతియేటా సగటున 2,250 మంది ఇక్కడ గల్లంతవుతున్నారని ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. ప్రతికూల వాతావరణమో, భౌగోళిక పరిస్థితుల ప్రభావమో కానీ అలస్కా ట్రయాంగిల్ అంటేనే అమెరికన్లలో ఒక ఆందోళన కలుగుతుంది. దీనిపైన టీవీ షోలు, డాక్యుమెంటరీలు సైతం తెరకెక్కడం గమనార్హం.

# అత్యాధునిక అణ్వాయుధాల తయారీపై కిమ్ దృష్టి



అణ్వాయుధాల తయారీని బలోపేతం చేయాలని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. కిమ్ ఇలాంటి ఆదేశాలను గతంలో చాలాసార్లు ఇచ్చారు. అయితే, జపాన్ ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్య తాజాగా ద్వైపాక్షిక భేటీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కొరియన్ పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ "న్యూక్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్నిరకాల ప్లాన్లను బలోపేతం చేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం" అని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు, దళాలు వారి దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్లు వ్యవహరించారు. 2019లో వియత్నాంలో జరిగిన భేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉ.కొరియా వెనక్కి తగ్గలేదు. దీంతో నాటి చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. మరోవైపు.. ఇటీవల దక్షిణ కొరియా, జపాన్‌లతో ప్యాంగ్‌యాంగ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ కిమ్ కవ్వింపు చర్యలకు దిగారు. ద.కొరియా, అమెరికా నుంచి తమకు ముప్పు పొంచి ఉందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.



# బంగ్లాలో ఆపరేషన్ డెవిల్స్ హంట్

ఢాకా: బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు తాజాగా ప్రత్యర్థులను వేధించేందుకు సరికొత్త చర్యలు మొదలు పెట్టింది. మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులపై ఆపరేషన్ డెవిల్స్ హంట్ పేరిట దాడులు మొదలుపెట్టింది. కొన్ని ఆందోళనలపై ఇటీవల స్థానిక గ్యాంగ్‌లు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్‌లు కొన్ని విద్యార్థి బృందాలపై దాడులు చేసినట్టు ఆరోపించింది.

ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను అపరేషన్ డెవిల్స్ హంట్‌గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు.

ఇదిలావుండగా బుధవారం హేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులు చేసిన ధ్వంసం చేశారు. ఈ క్రమంలో బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి చేశారు. ఈ దాడిలో భవనం పూర్తిగా దెబ్బతిని.. మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్ కారణమని సమాచారం.

ఆపరేషన్ డెవిల్స్ హంట్‌ను గాజీపూర్ మొదలు పెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హెూం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు వెల్లడిస్తాయని తెలిపింది.

# టిక్‌టాక్ కొనుగోలు చేసే యోచన లేదు

◆ 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ స్పష్టీకరణ

ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌పై అమెరికాలో నిషేధం ముప్పు పొంచి ఉన్న సంగతి తెలిసిందే. దీని నుంచి తప్పించుకునేందుకు అమెరికాలోని టిక్‌టాక్ కార్యకలాపాలను ప్రపంచ కుబేరుడు 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు విక్రయించాలని యోచిస్తునట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మస్క్ దీనిపై స్పందించారు. దాన్ని కొనుగోలు చేసే యోచనలో తాను లేనని స్పష్టం చేశారు. గత నెలలో ఓ వీడియోలో ఆయన ఈవిషయాన్ని వెల్లడించగా.. జర్మనీకి చెందిన ఓ వార్తా సంస్థ తాజాగా బయటపెట్టింది.

నేను టిక్‌టాక్ కోసం బిడ్డింగ్ వేయలేదు. దాన్ని కొనుగోలు చేయాలనే ఆసక్తి లేదు. ఒకవేళ కొన్నా ఏం చేయాలనే దానిపై ఎలాంటి ప్రణాళికలు లేవు. నాకు కంపెనీలు కొనడం కంటే.. నెలకొల్పడం అంటేనే ఇష్టం' అని మస్క్ పేర్కొన్నారు.

2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా పలు దేశాలు నిషేధించాయి. అమెరికా లోని కొన్ని రాష్ట్రాలూ దీని వినియోగంపై ఆంక్షలు పెట్టాయి. ఈనేపథ్యంలో ఇటీవల అమెరికా ప్రతినిధుల సభ ఓ బిల్లుకు ఆమోదం తెలిపింది. చైనా యాజమాన్యాన్ని వదలుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందే అనేది బిల్లులోని సారాంశం. అనంతరం అమెరికా సుప్రీంకోర్టు కూడా టిక్టాక్ మాతృసంస్థ బైటా డ్యాన్సుకు డెడ్‌లైన్ ఇచ్చింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన అనంతరం 75 రోజుల్లోగా టిక్‌టాక్‌ను అమ్మేయాలంటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేశారు. అనంతరం సంస్థ జాయింట్ వెంచర్లో అమెరికాకు 50 శాతం వాటా ఇస్తే దానికి ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఈనేపథ్యంలోనే ఆయన సన్నిహితుడైన మస్క్‌కు దీన్ని విక్రయించాలని సంస్థ యాజమాన్యం యోచిస్తున్నట్లు వార్తలొచ్చాయి.




మరోవైపు.. 'సావరిన్ వెల్త్ఫండ్‌ను సృష్టించాలని అమెరికా ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ట్రంప్ ఇటీవల ఆదేశించారు. ఈమేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. కొత్తగా సృష్టించిన సావరిన్ వెల్ఫండ్ టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# రెండేళ్ల తర్వాత లెబనాన్‌లో పూర్తిస్థాయి ప్రభుత్వం

బీరుట్: యుద్ధంతో కకావికలమైన లెబనాన్‌లో రెండేళ్ల తర్వాత పూర్తిస్థాయి ప్రభుత్వం ఏర్పడింది. ఆపద్ధర్మ ప్రభుత్వం వైదొలగేందుకు అనుమతించి, కొత్త ప్రభుత్వ ఏర్పాటు ఆదేశాలపై సంతకం చేసినట్లు లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఆన్ ప్రకటించారు. కొత్త ప్రధాన మంత్రి నవాఫ్ సలామ్ 24 మంత్రులతో క్యాబినెట్ ప్రకటించారు. 2022 తర్వాత పూర్తిస్థాయిలో ఏర్పాటైన ప్రభుత్వం ఇదే. నవాఫ్ సలామ్ గతంలో లెబనాన్ రాయబారిగా, అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడిగా పనిచేశారు. లెబనాన్ న్యాయ, ఆర్థిక వ్యవస్థలను చక్కదిద్దుతానని కొత్త ప్రధాని హామీ ఇచ్చారు.

# 'హిట్‌మ్యాన్' ఈజ్ బ్యాక్



- శతక్కొట్టిన రోహిత్
- ఇంగ్లాండ్‌తో రెండో వన్‌డేలో భారత్ ఘన విజయం
- 305 పరుగుల భారీ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించిన టీమిండియా
- మూడు మ్యాచ్‌ల సిరీస్ 2-0తో కైవసం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. కటక్ వేదికగా ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ సొంతం చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ విధ్వంసకర శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బంతుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 41), జోస్ బట్లర్(35 బంతుల్లో 2 ఫోర్లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.

అనంతరం భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ రోహిత్ శర్మ(90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులతో 119) శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(47 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 44), అక్షర్ పటేల్(43 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు.

అదిరిపోయే ఆరంభం..

భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ వెంటనే పెవిలియన్ చేర్చాడు.

## రోహిత్ సెంచరీ..

ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్.. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్(44) జట్టును విజయం దిశగా నడిపించాడు. హాఫ్ సెంచరీ ముంగిట అతను రనౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(10), హార్దిక్ పాండ్యా(10) నిరాశపర్చగా.. రవీంద్ర జడేజా(11 నాటౌట్) సాయంతో అక్షర్ పటేల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## సిక్సర్‌తో సెంచరీ

గత 6 నెలలుగా ఫామ్‌లో లేడు.. 16 నెలలుగా వన్డేల్లో సెంచరీ సాధించలేదు. మరోవైపు జట్టుకు భారమయ్యాడనే విమర్శలు.. రిటైర్మెంట్ ప్రకటించాలనే సలహాలు, సూటి పోటీ మాటలు! ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏ బ్యాటర్ అయినా సెంచరీ ముంగిట నిలిస్తే.. ఆచితూచి ఆడుతూ శతకం పూర్తి చేసుకునే ప్రయత్నం చేస్తారు. కానీ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం ఇవేవి పట్టించుకోకుండా తనదైన శైలిలో సిక్సర్ బాది సెంచరీ మార్క్ అందుకున్నాడు. తనపై వచ్చిన విమర్శలకు బ్యాట్‌తోనే బదులిచ్చాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగి హిట్ మ్యాన్ ఫామ్‌లోకి వచ్చాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన రోహిత్ భారీ సిక్సులతో తన పాత ఆటను చూపించాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు.

ఈ సెంచరీని రోహిత్ శర్మ చాలా నిశబ్దంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు. కనీసం హెల్మెట్ కూడా తీయకుండా బ్యాట్‌తోనే అభిమానులకు అభివాదం చేశాడు. పవర్ ప్లేలోనే 4 ఫోర్లు, 4 భారీ సిక్సులు బాది 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. ఆ తర్వాత మరో మూడు సిక్సులు, 5 ఫోర్లతో శతకం సాధించాడు. త్వరలో ప్రారంభం కానున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ -2025 ప్రారంభానికి ముందు విధ్వంసకర శతకంతో ప్రత్యర్థి జట్లకు హెచ్చరిక జారీ చేశాడు.

వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మకు ఇది 32వ శతకం. భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ తర్వాత రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ శర్మకు ఇది రెండో అత్యంత వేగమైన శతకం కావడం విశేషం. సిక్సర్‌తో సెంచరీ మార్క్ అందుకోవడంపై అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. క్రిస్ గేల్ రికార్డ్ బద్దలు!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సిక్సులు బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మూడో సిక్స్ బాది క్రిస్ గేల్‌ను అధిగమించాడు. గస్ అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్‌లో సిక్స్ బాదిన రోహిత్.. సకీబ్ మహ్మూద్ వేసిన మరుసటి ఓవర్‌లో మరో సిక్స్ కొట్టాడు. మహ్మూద్ వేసిన ఐదో ఓవర్‌లో మరో సిక్స్ కొట్టి క్రిస్ గేల్ అత్యధిక సిక్సుల రికార్డ్‌ను అధిగమించాడు.

క్రిస్ గేల్ 301 వన్డే మ్యాచ్‌ల్లో 331 సిక్సులు బాదగా.. రోహిత్ శర్మ 335 సిక్సులతో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను 398 మ్యాచ్‌ల్లో 351 సిక్సులు కొట్టాడు. మరో 16 సిక్సులు బాదితే హిట్ మ్యాన్ అతన్ని కూడా అధిగమించనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తయ్యేలోపు రోహిత్ ఈ ఘనతను అందుకునే అవకాశం ఉంది. మూడు ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్సులు బాదిన జాబితాలో రోహిత్ శర్మ ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మూడు ఫార్మాట్లలో కలిపి 626 సిక్సులు కొట్టాడు.







## నా హృదయంలో మీకు ఎప్పటికీ ప్రత్యేక స్థానం: రష్మిక

'పుష్ప 2 ది రూల్ చిత్రబృందాన్ని ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టారు నటి రష్మిక. చిత్ర బృందానికి ధన్యవాదాలు చెప్పారు. శనివారం సాయంత్రం జరిగిన 'థాంక్యూ మీట్'లో పాల్గొనకపోవడంతోనే తాను ఈ విధంగా సోషల్‌మీడియా వేదికగా చిత్రబృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. "నిన్న జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్పీసు అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లిగా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు.

**అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో 'పుష్ప:** ది రైజ్‌కు కొనసాగింపుగా రూపొందిన పాన్ ఇండియా చిత్రమే 'పుష్ప: 2 ది రూల్. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని చెప్పారు. మైత్రీ సీఈవో చెర్రీ సలహాతోనే 'పుష్ప'ను రెండు భాగాలుగా చేశామన్నారు.



బ్లో అప్

జాన్వికపూర్

## ఓటిటిలో అదరగొడుతున్న "గేమ్ ఛేంజర్"



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యింది కానీ అనుకున్న రేంజ్ లో సక్సెస్ కాలేకపోయింది. అయితే ఈ చిత్రం ఇటీవల ఓటిటిలో కూడా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా ఇందులో హిందీ మినహా మిగతా భాషల్లో ఇపుడు స్ట్రీమింగ్ అవుతుంది.

అయితే ఓటిటిలో వచ్చాక పలు అంశాల్లో మళ్ళీ ప్రశంసలు కొన్ని విమర్శలు కూడా వస్తున్నాయి కానీ వీటి అన్నిట్లో కూడా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అదరగొడుతుంది. ఇలా ప్రస్తుతం గేమ్ ఛేంజర్ ప్రైమ్ వీడియోలో ఇండియా వైడ్ గా నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. దీనితో గేమ్ ఛేంజర్ కి ఓటిటిలో విశేష ఆదరణ లభిస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా దిల్ రాజు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.



## గుజరాత్ ముఖ్యమంత్రితో మంచు హీరోలు

లెజెండరీ నటుడు మోహన్ బాబు, డైనమిక్ స్టార్ విష్ణు మంచు ప్రస్తుతం కన్నప్ప సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో పాటుగా ప్రమోషన్స్ కూడా సమాంతరంగా జరుగుతున్నాయి. ఈ ప్రమోషనల్ టూర్‌లో భాగంగా కన్నప్ప టీమ్ దేశవ్యాప్తంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను సందర్శిస్తోంది.

ఈ క్రమంలో మోహన్ బాబు, విష్ణు మంచు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలిశారు. ఈ టూర్లో శరత్ కుమార్, ముఖేష్ రిషి, వినయ్ మహేశ్వరి కూడా సందడి చేశారు.

ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అతిథి మర్యాదలకు, పలికిన సాదర స్వాగతాలకు కన్నప్ప టీం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ప్రముఖ తెలుగు కళాకారుడు రమేష్ గొరిజాల అందమైన పెయింటింగ్ను విష్ణు మంచు ముఖ్యమంత్రికి బహుకరించారు. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోన్న సంగతి తెలిసిందే.

## డైరెక్ట్ ఓటిటి రిలీజ్‌తో సుమంత్ 'అనగనగా'

*అక్కినేని కాంపౌండ్ నుంచి మన తెలుగు సినిమాకి పరిచయం అయ్యిన టాలెంటెడ్ హీరోస్ లో హ్యాండ్సమ్ హీరో సుమంత్ కూడా ఒకరు. మరి సుమంత్ హీరోగా కంబ్యాక్ ఇచ్చిన తర్వాత మరిన్ని సినిమాలు చేస్తుండగా తన నుంచి ఇపుడు ఓ సినిమా నేరుగా ఓటిటిలో రిలీజ్ కి సిద్ధం అయ్యింది. నేడు సుమంత్ బర్త్ డే కానుకగా "అనగనగా" అనే చిత్రాన్ని మేకర్స్ అనౌన్స్ చేసి ఒక బ్యూటిఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు.*

*మరి ఇందులో సుమంత్ తన ఫామిలీతో కనిపిస్తుండగా ఒక బ్యూటిఫుల్ ఫామిలీ డ్రామాతో తాను రాబోతున్నట్టుగా కనిపిస్తుంది. అలాగే దర్శకుడు సన్నీ సంజయ్ తెరకెక్కిస్తుండగా కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. మరి సినిమాని మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఈటీవీ విన్ వారు తమ ఒరిజినల్ సినిమాగా డైరెక్ట్ స్ట్రీమింగ్‌కి తీసుకొస్తున్నారు.ఇక ఈ చిత్రాన్ని కృషి ఎంటర్టైన్మె ంట్స్ వారు నిర్మాణం వహించగా డేట్ ఇంకా బయటకి రావాల్సి ఉంది.*

## ఓటిటిలో ఇక నుంచి ఇంటర్నేషనల్ లెవెల్లో "పుష్ప 2" ట్రీట్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన అవైటెడ్ సీక్వెల్ చిత్రమే "పుష్ప 2 ది రూల్". మరి ఇండియన్ సినిమా దగ్గర రికార్డు వసూళ్లు కొల్లగొట్టి ఇండియన్ ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన ఈ చిత్రం రీసెంట్ గానే ఓటిటిలో కూడా వచ్చింది. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కి వచ్చిన ఈ చిత్రం ఆల్రెడీ వెస్ట్రన్ ఆడియెన్స్ లో సాలిడ్ రీచ్ ని అందుకున్న సంగతి తెలిసిందే.

అయితే ఇపుడు వారిని మరింత అలరించేందుకు లేటెస్ట్ గా పుష్ప 2 సినిమా ఇంగ్లీష్ భాషలో కూడా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. దీనితో ఈ చిత్రం ఇంటర్నేషనల్ లెవెల్లో ట్రీట్ ఇవ్వనుంది అని చెప్పాలి. ఇక అక్కడ నుంచి ఎలాంటి రీచ్ ని ఈ చిత్రం అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

## అమెరికాలో దూసుకుపోతున్న "తండేల్"



అక్కినేని యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్య హీరోగా దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన లేటెస్ట్ సూపర్ హిట్ చిత్రం "తండేల్" కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు నడుమ వచ్చిన ఈ సినిమా వాటిని అందుకొని నాగ చైతన్యకి సాలిడ్ కంబ్యాక్ గా ఈ చిత్రం నిలిచింది. అయితే ఈ చిత్రంతో చైతు తన కెరీర్ ఫాస్టెస్ట్ 50 కోట్ల గ్రాస్ మార్క్ ని కొట్టేసినట్టు తెలుస్తుంది.

అలాగే డే 3 కి మెయిన్ గా సింగిల్ స్క్రీన్స్ లో తెలుగు స్టేట్స్ లో రెస్పాన్స్ అదిరిపోయిందట. ఇక ఇదే కాకుండా యూఎస్ మార్కెట్ లో కూడా ఆల్రెడీ 6 లక్షల డాలర్స్ మార్క్ ని దాటేసి అదరగొట్టింది. ఇలా మొత్తానికి తండేల్ మేనియా మాములు లెవెల్లో కొనసాగడం లేదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా బన్నీ వాసు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.